# పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 20 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలను సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని వసతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో ప్రధానంగా విద్య, వైద్యం ప్రాథమిక హక్కులుగా పేర్కొన్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తున్నామన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం స్వంత భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారని, తనవంతుగా వీరికి అల్పాహారం ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపెల్లి దుర్గయ్య, వార్డు కౌన్సిలర్ నక్క జీవన్, మాజీ కౌన్సిలర్ సరిత ఆనందారావు, నాయకులు రమేష్ బాబు, శేఖర్, మధు, గిరిధర్, గంగన్న, తిరుపతి, జములాకర్రావు, కొమురయ్య, మల్లయ్య, హన్మాండ్లు, నందం, గోపాల్, రాజేందర్, అశోక్, గంగాధర్, లక్ష్మన్. గుంత మధు, రాజశేఖర్రెడ్డి. వినయ్. నాగేంద్ర, కిషోర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.


19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 21 జనవరి 2025




## రోడ్డు ప్రమాద నివారణలో

# అందరూ భాగస్వాములు కావాలి

- విద్యాసంస్థల ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలి
- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 20 :** రోడ్డు ప్రమాద నివారణలో అందరూ భాగస్వాములు కావాలని, విద్యాసంస్థల ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలని, స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవర్, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్‌నెస్,స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదల నివారనే లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారని, వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లలను స్కూల్ కు తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకనే వారిని దించాలని, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్సుకు సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కు బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, డిటిఓ శ్రీనివాస్, ఆర్ఐ వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు,పోలీస్ సిబ్బంది , స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# పెన్షనర్ల గోడు కేంద్రం పట్టించుకోదా?

- ఈసారైనా కేంద్ర బడ్జెట్ కరుణించేనా..?
- ఎనిమిదేళ్లు గా తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదాయపు పన్ను మినహాయింపుకు పెన్షనర్ల ఆందోళనలు
- ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో ప్రవేశ పెట్టనున్న కొత్త ఆదాయపు పన్ను బిల్లు





**జగిత్యాల:** కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను చట్టం 1961 అనేది ఆరు దశాబ్దాల క్రితం నాటిది కాగా 2025 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగనున్న 2025-26కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రవేశ పెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించింది.ఈ నేపథ్యంలో కొత్త ఆదాయపు పన్ను చట్టం లో నైనా తమను కరుణించి ఆదాయపు పన్ను నుంచి మినహాయిస్తారా?అంటూ ప్రభుత్వ పెన్షనర్లు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు . గత ఎనిమిది ఏళ్లుగా కరీంనగర్ , జగిత్యాల,, పెద్దపల్లి,సిరిసిల్ల జిల్లాల్లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో అసోసియేషన్ పిలుపు మేరకు పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కోరుతూ ప్రధాన మంత్రి కి,కేంద్ర ఆర్థికమంత్రి కి పోస్ట్ కార్డులపై

2లో

## బ్యాంకులు, ఎటిఎంల వద్ద

# పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటించాలి

- ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 20:** బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని, ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో 129 బ్యాంకులు, సుమారు 90 ఎటిఎం సెంటర్లను గుర్తించడం జరిందన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ప్రతి బ్యాంకు, ఎటిఎంల వద్ద నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దాదాపు బ్యాంకులు,

2లో

## యాదవుల ఐక్యతకు కృషి చేయాలి



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 20 :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా యాదవుల ఐక్యతకు యాదవులందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.సోమవారం రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో యాదవుల ఐక్యత, సభ్యత్వాల నమోదు ద్వార సంఘ బలోపేతం, సమస్యల పరిస్కారం తదితర విషయలు చర్చించి అనంతరం గ్రామంలో యాదవ సంఘ సభ్యుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,యాదవ నేని రాజలింగం యాదవ్, మ్యాకల మహేష్ యాదవ్, దానవేణి మల్లేష్,యాదవ్,అనిల్ యాదవ్,నాగేల్లి మల్లయ్య యాదవ్, నాగుల గంగాధర్ యాదవ్, బొచ్చు లక్ష్మి యాదవ్, రాజు యాదవ్,నాగేల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 20 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై జరిగిన దాడిని ఖండిస్తూ రాయికల్ మండలం మైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయునిపై దాడి చేసిన వారి పై కేసు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల మధు, కలువకోట కార్తీక్, వేముగంటి గిరిధర్,రాపర్తి నర్సయ్య,సిద్దె గంగరాజం, కొండూరి రజనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 20 :** మెట్‌పల్లి పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మహేశ్వర్,మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,ఏయమ్సీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు అందించాలి



**చురకలు విలేఖరి చిగురుమామిడి, జనవరి 20:-** రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు రేషన్‌కార్డులను దూరం చేయాలని కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తున్నదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. కుంటి సాకులతో రేషన్ కార్డులను ఉన్నవాడిని తొలగించకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం నాడు కేసీఆర్ సర్కార్ ఆదాయ పరిమితిని, భూపరిమితిని పెంచిందని.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆర్థిక మార్గదర్శకాల ప్రకారం రేవంత్ సర్కార్ కూడా మార్గాన్నే అనుసరించాలని సూచించారు. ఇటీవల కులగణన సర్వే సందర్భంగా సర్కార్ చెప్పిందొకటి, రేషన్‌కార్డుల విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న మార్గం మరొకటని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌కార్డుల జారీ విషయంలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని బేల మండలానికి చెందిన రైతు ఆత్మహత్యకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్సుగ్రేషియ చెల్లించాలని అందించాలని డిమాండ్ చేశారు.

# సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 20 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గోపాల్ రావు పేట గ్రామ శివారులో జరిగిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరాలనే నమోదు చేయాలన్నారు.నిర్మాణాలు ఉన్న స్థలాలు, కోళ్ల ఫామ్, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు.ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చొప్పదండి ఏడిఏ ప్రియదర్శిని, తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏవో త్రివేదిక తదితరులు ఉన్నారు.

### బ్యాంకులు, ఎటిఎంల వద్ద

# పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటించాలి

**మొదటి పేజీ తరువాయి...**ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.బ్యాంక్, ఎటిఎంల వద్ద ఏదైనా అనుకోని సంఘటన జరిగిన సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దాని పై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి గార్డు ను బ్యాంకు ప్రవేశ ద్వారం నియమించాలని సూచించారు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా డీవీఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారని, డీవీఆర్ లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలని సూచించారు. ఎటిఎంలలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్లు తెలిసి ఉండాలని, హెల్ప్‌లైన్ పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు దొంగలు ఎక్కువగా బ్యాంకులు రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారని, ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దొంగతనాలు చేస్తున్నారని వీటిని నివారించడానికి బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ రఘు చందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల గోడు కేంద్రం పట్టించుకోదా?

**మొదటి పేజీ తరువాయి...**

వినతులు పంపుతున్నారు.కలెక్టర్,ఆర్డీవో కార్యాలయాల ఎదుట ప్రతి ఏటా బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి ముందు ధర్నాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పెన్షనర్లు గత 8 ఏళ్ళుగా ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తున్నారు. పెన్షనర్స్ జేఏసీ కేంద్ర చైర్మన్ గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రికి,ఎంపీలకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు.ఈసారి కూడా తమ ఆశలు వమ్ము చేస్తే మళ్ళీ మార్చి మొదటి వారంలో ధర్నాలు ,వినతిపత్రాలు అందజేసి ,అలాగే ప్రధాన మంత్రికి,కేంద్ర ఆర్థిక మంత్రికి పోస్ట్ కార్డులు పంపుతూ డిమాండ్ చేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రధాన,కార్యదర్శి బొల్లం విజయ్, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్ రావు,దిండిగాల విఠల్, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బొబ్బటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కార్యదర్శి ఎం.డి.ఎక్బాల్,కోరుట్ల యూనిట్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి జి.రాజ్ మోహన్,సైఫోద్దీన్ ,లక్ష్మీ నారాయణ,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, గంగాధర్,మల్యాల అధ్యక్షుడు యాకూబ్,మెట్ పల్లి అధ్యక్షుడు వి. ప్రభాకర్ రావు, తదితరులు జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ప్రకటించారు.పెన్షనర్ల ఆందోళనకు టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ లు మద్దతు తెలుపుతున్నారు.. అనంతరం పెన్షనర్ల అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో,డివిజన్,మండల కేంద్రాలలో గత ఎనిమిది ఏళ్లుగా ఆయా యూనిట్ల ప్రతినిధులు తమ కార్యలయాల నుండి పోస్ట్ ఆఫిసుకు ర్యాలీగా వెళుతూ పోస్టల్ బాక్స్ వద్దకు వెళ్లి ప్రధాన మంత్రికి,కేంద్ర ఆర్థికమంత్రి ని పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దుచేయాలని కోరుతూ పోస్ట్ కార్డులపై రాసి పోస్టల్ డబ్బాలో వేస్తున్నారు. ప్రత్యేకముగా ప్రధాన మంత్రికీ,కేంద్ర ఆర్థికమంత్రి కి రిజిస్టర్ పోస్ట్ ద్వారా పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని వినతి పత్రాలు పంపుతున్నారు.

ఆదాయపు పన్ను నుంచి పెన్షనర్లను మినహాయించాలి.

-హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా.

ఏదైనా సర్వీస్ చేయడానికి విధులు నిర్వర్తిస్తూ పొందే ఆదాయం పై పన్ను విధింపు సబబే.కానీ రిటైర్డ్ ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరి కాదు.ఉద్యోగులకు సైతం ఆదాయపు పన్ను పరిమితిని రూ.16 లక్షలకు పెంచాలని మాజీ టీ ఉద్యోగుల జేఏసీ నేతగా కేంద్రాన్ని కోరుతున్నాము.1ఫిబ్రవరి 2025 న ప్రవేశపెడుతున్న 2025-2026సంవత్సరం బడ్జెట్ లో నైనా కేంద్రం కరుణించి పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చెయ్యాలని,చేసే వరకు మా ఉద్యమాలురాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయన్నారు.ఉద్యోగులకు సైతం ఆదాయపు పన్ను 16 లక్షలకు పరిమితం చేయాలన్నారు.

# ఆదాయపు పన్ను రద్దుకు పెన్షనర్ల పోస్టు కార్డుల ఉద్యమం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల జనవరి 20 :** కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కోసం పీ ఎఫ్ఆర్ డి ఏ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 1న కొత్త ఆదాయపు పన్ను బిల్లు తో పాటు 2025-2026 బడ్జెట్ లోక సభలో ప్రవేశ పెట్టనున్న దృష్ట్యా సోమవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా,డివిజన్,మండల పెన్షనర్ల ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ అధ్యక్షతన సమావేశమై ప్రధాన మంత్రికి మోదీకి,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్ లకు పోస్టు కార్డులపై వినతులు రాసి పెన్షనర్లు థరూర్ క్యాంపు లో ఉన్న పోస్టల్ డబ్బాలో పోస్టు కార్డులు వేశారు. తమకు ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ అంటూ,ఆదాయపు పన్ను రద్దు చేయాలి లేదా ఆదాయ పన్ను పరిమితి 16 లక్షలకు పెంచాలని, పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని ఆ పోస్టు కార్డుల్లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శిజిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా ప్రతినిధులు దిండిగాల విఠల్,దేవేందర్ రావు, ఉప్పుగళ్ల మురళీధర్, భీమయ్య, నారాయణ,సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఎక్బాల్,ప్రసాద్,మధుసూదన్ రావు,,హన్మాండ్లు, నర్సయ్య,వజీర్,జిల్లా, డివిజన్,మండల యూనిట్ల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 20 :** అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని 14వ వార్డులో రూ.60లక్షలతో, 15వవార్డులో రూ.20 లక్షల 31వ వార్డులో రూ.20లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రజలకు అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కన్పిస్తుందని, ఎక్కడ చూసినా రూ.70కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు జరుగుతున్నాయ న్నారు. దళితుల అభ్యున్నతికి తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. పోచమ్మవాడకు వాటర్ట్యాంక్ మంజూరైందని, పనుల ప్రారంభానికి అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖానాలుమంజూరయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు కూతురు పద్మ, తోట మల్లికార్జున్, నాయకులు ఆజ్హర్, బాలె శంకర్, ఏఈ శరణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను తీర్చుటకు అమృత్ 2.0



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 20 :** రాయికల్ పట్టణంలో త్రాగునీటి సమస్యను తీర్చేందుకు 2.0 పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని మున్సిపల్ చైర్మన్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు.పట్టణంలోని పలుకూడాలలో వీధి దీపాల ఏర్పాటు, వీధుల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పలు కాలనీలో త్రాగునీటి సరఫరా లేదని పలువురు కౌన్సిలర్లు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. నీటి సరఫరా మెయిన్ లైన్ ను పరిశీలించి మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు అయ్యే కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. అమృత్ 2.0 ప్రాజెక్టు ఏర్పాటుకు స్థల సేకరణ త్వరగా చేపట్టన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,మ్యాకల అనురాధ రమేష్,మ్యాకల కాంతారావు,వల్లకొండ మహేష్,కన్నాక మహేందర్,శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ,మారం పెల్లి సాయికుమార్,కల్లెడ సునీత ధర్మపురి,అన్వర్ బేగం,కో ఆప్షన్ సభ్యులు పెండల వనిత,సోహెల్, ఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 20 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమ వారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు.బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందు పరుస్తూ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## నిర్మాణ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి డిగ్రీ పొందిన చెరుకుపల్లి రాజేష్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 20 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావు పేట గ్రామానికి చెందిన చెరుకుపల్లి రాజేష్ ఎన్ఐటి వరంగల్ నుండి సివిల్ ఇంజనీరింగ్ విభాగం లో నిర్మణాత్మక ఇంజినీరింగ్ పిహెచ్ డి డిగ్రీ పొందారు.ఆయనచేసిన పరిశోధన యొక్క శీర్షిక ఏ స్టడీ ఆన్ షేయర్ బిహేవియర్ అఫ్ హయ్యర్ స్ట్రెంగ్త్ కాంక్రీట్స్ కాగా, ఇది స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ లో విలువైన పరిగణన అందించింద న్నారు. రాజేష్ జేఎన్‌టీయూ హైదరాబాద్ నుండి ఎం టెక్ పూర్తి చేసారు. పి ఎచ్ డి డిగ్రీ పొందినరాజేష్‌కు స్నేహితులు, ఉపాధ్యాయులు, సన్నిహితులు బంధువులు ఆత్మీయ శుభాకాం క్షలుతెలియజేశారు.

## పథకాల అమలుకు గ్రామసభలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 20 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆమోదం మొదలగు ప్రభుత్వ పథకాల అమలుకోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు వివిధ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి తెలిపారు. దీనికి గాను సంబంధిత అధికా రులు గ్రామసభకు ముందు ప్రజలకు సమాచారం అందేలా చర్యలు తీసుకువాలని ఆయన కోరారు.

## దాడిని ఖండించిన బిఆర్ఎస్ శ్రేణులు



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 20 :** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని బిఆర్ఎస్ నాయకులు ఖండించారు. సోమవారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని విమర్శలు చేసిన ఇలాంటి దాడులు చేయలేదని, రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉండాలే తప్పా, ఇలాంటి దాడులకు స్థానం ఉండవద్దన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సిఏఎస్ చైర్మన్ మధుసూదన్ రావు, నాయకులు తిరుపతి రెడ్డి, అజహర్, అనిల్రెడ్డి, దేవరాజం, శ్రీనివాస్ గౌడ్, బుజ్జయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌ను జిపిగా ఏర్పాటు చేయాలని వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 20 :** జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామస్తులు సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ను కలిసి తిమ్మాపూర్ను ప్రత్యేక గ్రామపంచాయితీగా ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తిమ్మాపూర్, రఘురాములకోట రెండు కలిసి ఒక గ్రామపంచాయితీగా ఉన్నాయని, తిమ్మాపూర్ గ్రామంలో సుమారు 600 వరకు ఎస్సీ జనాభా ఉందని, తిమ్మాపూరు ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక జీపిగా ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి వినతి





**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 20 :** జగిత్యాల పట్టణ పేదలకు నూక పల్లి శివారులో జగిత్యాల అర్బన్ కాలనీ పేరట గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు.లబ్ధిదారులు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి అరకొర వసతులతో సుమారు 200 కుటుంబాల వరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో తమ బాధలను చెప్పుకున్నారు కరెంటుకు సంబంధించి ప్యానెల్ బోర్డు కూడా బిగించడం జరిగిందని కొందరు మీటర్లకు కూడా అప్లై చేసుకున్నామని ఇళ్లల్లో మీటర్లు బిగించడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విన్రత పత్రంలో పేర్కొన్నారు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ను కలిసిన వారిలో బొల్లారపు స్వామి. ఎండి ఖలీల్ జంగిల్ గంగాధర్. రాజేష్ సుశీల శివాజీ కిషోర్ విజయ సంతోష్ చందు ఆక్మల్ రాజేష్ వున్నారు.

# ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 20 :** అమరుల బలిదానాల పునాదుల మీద సిద్ధించిన తెలంగాణలో గత పాలకులు ఉద్యమకారులకు అన్యాయం చేశారని అలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని, ఎస్సీ కులాల న్యాయ బద్దమైన వర్గీకరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈనెల 29న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం అధ్యక్షతన హైదరాబాద్ ఇందిరా పార్కులో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయ్యాలని, ప్రజాపాలనలో ప్రకటించిన రెండు వందల ఐబై గజాల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలనే లక్ష్యంతో సభ ఏర్పాటు చేశామని ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయలని కోరారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేస్తామన్నారని ఇకనైనా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో టిపిఎస్ జేఏసీ, టిఎవైఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, కొంగర పవన్, అధికార ప్రతినిధి దుమాల రాజ్ కుమార్, రైతు విబాగం జిల్లా అధ్యక్షులు ఎలిశేట్టి గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు ఎనుగంటి మోహన్, కోరుట్ల అధ్యక్షులు శనిగారపు రాజేష్, బీమారం మండల అధ్యక్షులు బంగారు దీపక్, మేడిపల్లి మండల ఇంచార్జీ చిట్యాల రాజేష్ నాయకులు దుమాల గంగారాం, జంపాని శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటి చెరువులు నింపాలని ఎమ్మెల్సీకి వినతి



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 20 :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రైతులు గ్రామం లోని చింతల చెరువు,లక్ష్మి సాగర్ చెరువుల్లో నీటి సాంద్రత తగ్గడం తో సాగుకు ఇబ్బందులు కలగకుండా ఎస్ ఆర్ ఎస్ పి నీటి తో చెరువులు నింపాలని కోరుతూ ఇటిక్యాల గ్రామ రైతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి కి సోమవారం వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులు నారాయణ రెడ్డి,భాస్కర్ తో చరవాణిలో సంప్రదించి ఎస్సారెస్పీ కెనాల్ అనుసంధానంతో చెరువులకు నీరు తరలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల రైతులు ఏలేటి జలంధర్ రెడ్డి,కొక్కెర చంద్రశేఖర్, అంతడుపుల లక్ష్మణ్ ఏలేటి రాజారెడ్డి,సోమ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చెరువులోకి చేరిన ఎస్సారెస్పీ నీరు.....**

ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రైతులు ఇచ్చిన వినతి మేరకు సోమవారం సాయంత్రం చెరువులకు ఎస్సారెస్పీ నీటితో నింపారు.రైతుల వినతిని స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రైతులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## సావిత్రి బాయి పూలే నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న మల్యాల సతీష్ కుమార్




**చురకలు విలేఖరి,జగిత్యాల రూరల్, జనవరి 20 :** జగిత్యాల పట్టణానికి చెందిన మల్యాల సతీష్ కుమార్ సావిత్రి బాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారిచే మహనీయురాలు సావిత్రి బాయిపూలే జయంతి మరియు ఆర్గనైజేషన్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందజేసి సత్కరించారు. అందులో భాగంగా కళాకారుడిగా మరియు జర్నలిస్టుగా సమాజానికి సేవలు అందిస్తున్న మల్యాల సతీష్ కుమార్ కు జాతీయ ఐకాన్ అవార్డు అందజేశారు.ఈ సంధర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మహోన్నత వ్యక్తి, సంఘ సంస్కర్త, మహనీయురాలు సావిత్రిబాయి పూలే గారి పేరిట అవార్డు అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా, నా సేవలు గుర్తించి నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజ నమ్మ మరియు ఆర్గనైజేషన్ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా సర్వే చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 20 :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా సర్వే చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. మల్యాల మండలంలో రేషన్కార్డులు. ఇందిరా భరోసా. ఇందిరమ్మ ఇండ్ల పథకాల సంబంధించిన సర్వేను క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు సేకరిస్తుండగా సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా. కులగణన సర్వే పొందుపర్చిన విధంగా, లిస్టులో పేరు దాని అర్హులైన వారి కుటుంబసభ్యుల వివరాలు, ఆధార్ కార్డులు, ఇతర వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఎంపివో స్వాతి, ఆర్ఎస్ఐ రాణి, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వర్కర్లకు వేతనం చెల్లించాలి

**చురకలు విలేకరి,జగిత్యాల, జనవరి 20 :** పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి రూ.25 మెస్ చార్జీలు చెల్లించాలని, మధ్యాహ్న భోజన వర్కర్లకు రూ.10 వేల వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్న మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జగిత్యాల మండల విద్యాధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాదబీమా అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 9 నెలల వేతనాన్ని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శారద, లక్ష్మి, మల్లేశ్వరీ, లక్ష్మి, జారీనా, లత, రాధా, రజిత, జయశ్రీ, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సుల తనిఖీ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జనవరి 20 :** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో గొల్లపల్లి ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పలు ప్రైవేట్ స్కూళ్ల బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సులకు సంబంధించిన పత్రాలు, ఫిట్నెస్, మెడికల్ కిట్, డ్రైవర్ల లైసెన్సులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్కూల్ బస్సుల డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 20 :** జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మారంపల్లి హర్షిత కడుపులో ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్తితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ సీఎం సహాయనిది ద్వారా 2 లక్షల 50 వేల రూపాయలు విలువ గల ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సోమవారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుమాల రాజకుమార్, పేట భాస్కర్,దూడ వెంకటేశ్,రాజేశం, పవన్,ఎల్ శెట్టి గంగారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం -ప్రమాదాలను నివారిద్దాం**
**-ఎస్సై రామాకాంత్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 20 :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిద్దామని ప్రమాదాలను నివారిద్దామని ఎల్లారెడ్డి పేట ఎస్సై రమాకాంత్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ నుండి కొత్త బస్టాండు వరకు రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో పోలీసులు ర్యాలీ నిర్వహించారు, అనంతరం కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహన దారులకు రోడ్డు నియమాల గురించి పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,కారు డ్రైవింగ్ చేస్తున్న వారు సీటు బెల్టు ధరించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు, వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేల వాహనాలకు అదనపు సైలెన్స్ ర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ సూచించారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పాషాబాయి రవీందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు లెక్చరర్స్ పాల్గొన్నారు.

# మాదిగల మహాప్రదర్శనను విజయవంతం చేద్దాం

**-బిసి నాయకులు దరువు అంజన్న**
**-ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉండడం బీసీల బాధ్యత**
**-బిసి నాయకులు మోహన్ బైరాగి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 20 :** ఎమ్మార్పీఎస్ కు మద్దతు తెలుపుతూ బీసీ నాయకులు దరువు అంజన్న మోహన్ బైరాగి మాట్లాడుతూ మహా ఆది జాంబవంతు వారసులైనలైన మాదిగలు ఎంతో వెనుక బాటుతనానికి గురవుతున్నారని అందుకే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసి దళితవాడ బతుకుల్లో వెలుగులు నింపాలని దరువు అంజన్న ఆశాభావం వ్యక్తంచేశారు సిరిసిల్ల కే ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక నిరంతర పోరాటమని ఈ పోరాటంలో ఎందరో వీర మరణం చెందారని వారి మరణం వృధా కాదని త్వరలో జరగబోయే ఎస్సీ వర్గీకరణ దానికి తార్కానమని పేర్కొన్నారు పోరాటంలో ఒదిన సురేందర్ మాదిగ భారతి మాదిగకు జోహార్ జోహార్లు అర్పించారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేయడం సమంజసం అని చెప్పిన, కమీషన్లు సైతం ఎస్సీ వర్గీకరణ జరగాలని పేర్కొన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించడం లేదని అందుకే తప్పక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఎస్సీ వర్గీకరణను అధికారికంగా ప్రకటించాలని ఆయన కోరారు.ప్రముఖ రచయిత మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామిక హక్కుని కనుక దానిని అమలు చేయాలని కోరారు మందకృష్ణ మాదిగ అన్న అలుపెరుగని సూర్యుని వలె పోరాటం కొనసాగిస్తున్నారని పోరాటం చివరి దశకు వచ్చిందని దానిని ప్రభుత్వాలు అధికారికంగా అమలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ అంబేద్కర్ సంగం డివిజన్ అధ్యక్షులు కత్తెరపాక దేవదాస్ మార్కెట్ చైర్మన్ గోట్టపల్లి సుధాకర్ కౌన్సిలర్ సత్యనారాయణ అవునునూరి వెంకటరాములు తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు పశువుల బాలయ్య మాజీ సర్పంచ్ పరశురాములు పోకల సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 20 :** పెద్దపల్లి మండలం మూలసాల జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన సోమవారం చేశారు.మతోన్మదంతో ఇటీవల తుక్కుగూడ ప్రధానోపాధ్యాయునిపై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలకు చెందిన ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలను ధరించి, సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయునిపై దాడి చేసిన ఆగంతకులపై కేసు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హాయ్ జావిద్, దబ్బెట రాములు, బైరి రమణయ్య, అంకతి సంజీవ్, లోకిని సదానందం, మానుపాటి రాజయ్య, కూకట్ల తిరుపతి, బాదం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సి. సి. రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 20 :** వీణవంక మండలంలోని ఐలాబాద్ గ్రామంలో స్మశాన వాటిక నుండి గ్రామంలోకి వచ్చే ప్రధాన రహదారి వరకు 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించడినికి తలపెట్టిన సిమెంట్ రోడ్ పనులు సోమవారం ప్రారంభంఅయినవి. ఈ కార్యక్రమం లో మాజీ మండలపరిషత్ అధ్యక్షులు ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి మాజీసర్పంచులు మర్రి వరలక్ష్మి స్వామి, బండారి ముత్తయ్య స్థానికులు సంపత్ రెడ్డిబొంతల వేణు గాదె రాయమల్లు తోట మహేందర్ మొగిలి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ వైజర్లు

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**-ఎపిఎ జి.యం. కొప్పుల వెంకటేశ్వర్లు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 20 :** రామగుండం-3 ఏరియా, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లతో పాటు, నూతనంగా విధుల్లో చేరిన 18 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జె.యం.ఈ.టి)లకు గత 12 రోజుల పాటు స్థానిక ఎం.వి.టి.సి. నందు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతే కాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రతతో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ మేనేజర్ ఎ.శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్లు యం.వీరన్న, నాగెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఆర్టిజన్లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**-బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,జనవరి 20 :** ఒకే శాఖ ఉద్యోగులకు వేరువేరుగా సర్వీసు రూల్సు పెట్టి, ఆర్టిజన్లకు అన్యాయం చేయడం పట్ల పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద సోమవారం ఆర్టిజన్లు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ, విద్యుత్తు ఉత్పత్తి, సరఫర, పంపిణీ తదితర కీలకమైన విభాగాల్లో విద్యుత్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్లను ప్రభుత్వం ధగా చేస్తోందని మండిపడ్డారు. రెండు సర్వీస్ రూల్స్ పెట్టి విద్యుత్ ఉద్యోగులకు ఒక తీరుగా, ఆర్టిజన్లకు మరొక తీరుగా వేతనాలు చెల్లించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్మనెంటు ఉద్యోగులకు సౌకర్యాలు, హక్కులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తున్నారనన్న ఆయన ఆర్టిజన్స్ విషయంలో ఆ రూల్సు ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు.ఆర్టిజన్లను విద్యుత్ ఉద్యోగుల రూల్సులో చేర్చి కన్వర్షన్ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆర్టిజన్స్ అందరినీ కన్వర్షన్ చేసి వారి విద్య అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన వాగ్ధానాన్ని నిలుపుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించకుండా దాటేసే ధోరణి ప్రదర్శించడం సరైనది కాదని, ఇప్పటికైనా ఆర్టిజన్స్ జేఏసీ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గుజ్జుల డిమాండ్ చేశారు. ఈ దీక్షలో టివిఏసి జాక్ చైర్మన్ మల్లారి కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, కో కన్వీనర్లు రఘు, సందీప్, కోశాధికారి దేవేందర్, రవి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శరత్, రాజబాబు, సుమన్, నరసన్న, రాజేందర్, శేఖర్, యూసుఫ్, శ్రీకాంత్, నరేష్, కుమార్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# దేహ దానానికి కామ్రేడ్ ఉల్లి మొగిలి అంగీకారం

- మొగిలికి సదాశయ అభినందన పత్రం
-అభినందించిన సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 20 :** గోదావరిఖని జవహర్ నగర్ లో నివాసం ఉండే సింగరేణిలోని ఆర్జీ-2 పరిధిలోని ఓసిపి-3లో ఈపీ ఆపరేటర్ గా పనిచేస్తున్న కామ్రేడ్ ఉల్లి మొగిలి.. తన మరణానంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేస్తానని సోమవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయం తీసుకున్నారు. గోదావరిఖని గాంధీ చౌక్ చౌరస్తా సమీపంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సిఐటియూ పెద్దపెల్లి జిల్లా కమిటీ సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ గా వ్యవహరిస్తున్న మొగిలి, ప్రజా ఉద్యమాల కోసం కమ్యూనిస్టు పార్టీల ఎర్రజెండా నీడలో చేరి నేటికి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, తన మరణానంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేస్తానని మొగిలి ప్రకటించారు. ముందుగా మొగిలికి అభినందన పత్రాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సీఐటీయూ ఆర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరపెల్లి రాజమౌళి చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.లింగ మూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిధులు పంజాల రఘుపతి గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొగిలి తీసుకున్న స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని అభినందించారు. మూఢనమ్మకాలను విడనాడి అవయవాలను దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునచ్చారు. చాలా మంది కమ్యూనిస్టు పార్టీల జాతీయ స్థాయి అగ్రనేతలు మరణానంతరం వారి పార్థివ దేహాలను మెడికల్ కాలేజీలకు అందజేసి స్ఫూర్తిగా నిలిచారని, వారి స్ఫూర్తితో కామ్రేడ్ మొగిలి కూడా మరణానంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి దానం చేస్తానని ప్రకటించడం అదర్శణీయ మన్నారు. ఈ కార్యక్రమంలో రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 20 :** ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఫొటోలతో కూడిన క్యాలెం డర్ ను మండల విద్యాధికారి కృష్ణహరి చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో 2025 నూతన సంవత్సరాది క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కొంగొత్త ఒరవడితో ఆ పాఠశాల సిబ్బంది విద్యార్థుల పోటో లతో కూడిన క్యాలెండర్ను ముద్రించి పలువురికి ఆదర్శంగా నిలిచారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి కృష్ణ హరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా విద్యార్థుల పేరిట వారి ఫోటోలతో సహా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించు కోవడం శు భపరిణామమని అన్నారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపా ధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో 108 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ సంఖ్య ను పెంచి నట్లు అయితే మరో ఉపాధ్యాయ పోస్ట్ మంజూరు అవుతుందని అన్నారు. గత ఏడాది ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పంపరి రజిత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయని 26 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భట్టారి సంపత్ కుమార్, ఉపాధ్యా యులు తుమ్మనపల్లి నరేష్,పంపరి రజిత మిట్టపెల్లి ప్రశాంత్ కుమార్, విద్యార్థుల తల్లులు నాగలక్ష్మి,విద్యా వాలంటీర్ లు పాల్గొన్నారు.

## అన్నదాతల
# ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి

-సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 20 :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట సంఘ కార్యాలయం నందు అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదిగా దీర్ఘకాళిక రుణాలకు సంబందించిన 5గురు రైతులకు గాను 22,00,000/- లక్షల రూపాయలను నారాయణపూర్, బొప్పాపూర్, సింగారం, చెందిన రైతులకు చెక్కులను అందజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కొరకు దీర్ఘకాళిక రుణాలు పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణీ చేయ టం జరుగుతుంది అని ఈ సందర్భంగా అధ్య క్షులు గుండారపు కృష్ణారెడ్డి తెలియ జేసారు.రైతులు ఆర్థిక స్వావలంబన సాదించాలంటే వ్యవసాయం తో పాటు దాని అనుబంధ రుణాలు అయిన డైరీ,గొర్రెలు ,పట్టు పురుగులు, కోళ్ళపెంపకం,బోరు మోటార్ పైప్ లైన్, ల్యాండ్ డేవలప్మెంట్, కర్షకమిత్ర, ట్రాక్టర్,హీర్వేస్టర్ లకు సహకార సంఘాలకు ఇచ్చే దీర్ఘకాలిక రుణాలు వాడుకొని ముందుకు సాగాలని వారు కోరారు.ఈ కార్యక్రమములో సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు కోనేటి ఎల్లయ్య, నెవూరి వెంకట నరసింహారెడ్డి, కస్తూరి రామచంద్ర రెడ్డి, ల్యాగల సతీష్, గోగురి ప్రభాకర్ రెడ్డి, గంద్ర ప్రభాకర్ రావు, కనకట్ల సుధాకర్, రైతులు సంఘ సెక్రటరీ కిషోర్ కుమార్ సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి కల్పించి ఆదుకోండి

-పుట్టుకతోనే దివ్యాంగుడను
-ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ పథకం అందలేదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 20 :** పుట్టుకతో తాను దివ్యాంగుడైనప్పటికి ఇప్పటివరకు తనకు స్వయం ఉపాధి పథకం అందలేదని ఇప్పటికైనా తనకు స్వయం ఉపాధి పథకం అందజేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసి వేడుకున్న దివ్యాంగుడి కథనమిది ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామపం చాయతీ పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ జనశక్తి మాజీ దళనాయకుడు మెడిశెట్టి దేవచంద్రం సునంధ దంపతుల ద్వితీయ కుమారుడు మెడిశెట్టి రాజశేఖర్ పుట్టుక నుంచి దివ్యాంగుడు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సదరన్ క్యాంపు లో 90 శాతం వికలత్వం కలిగి ఉన్నాదని ఆతని పేరుతో దివ్యాంగుల సర్టిఫికెట్లు కూడా జారీ చేసింది. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనలో దివ్యాంగులకు ఇచ్చే ఆర్థిక సహాయం కోసం ఆఫీసుల చుట్టూ తిరిగిన తనకు ఎలాంటి సహాయం అందలేదని తనది నిరుపేద కుటుంబం అయినందున ఇప్పటికైనా తనకు స్వయం ఉపాధి కల్పించాలని సోమ వారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను స్వయంగా కలిసి రాజశేఖర్ మూరపెట్టుకున్నారు ,వినతి పత్రం కూడా అందజేశారు.

# గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 20 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామానికి చెందిన పూదరి కనుకయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కర్ర హరీన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయం పంపించగా గ్రామానికి చెందిన పూదరి అనిల్ గౌడ్ పూదరి కిరణ్ పూదరి శ్రీనివాస్ గౌడ్ పూదరి సంపత్ గౌడ్ అందించారు.

# 22న పెద్దపల్లిలో మందకృష్ణ సదస్సు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 20 :** ఈ నెల 22న పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మంటపంలో జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మెస్పి రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, జిల్లా అధ్యక్షులు మంథని చందు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లిలో లక్ష దప్పులు, లక్షా గొంతులతో హైదరాబాద్లో నిర్వహించే సదస్సు సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. మంద కృష్ణ హాజరయ్యే సమావేశానికి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి దప్పులతో మాదిగలు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, తాండ్ర శ్రీనివాస్ ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి కల్వల మల్లేష్, మండల కో ఇంచార్జీ అరికిళ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అపార్ ఐడి కోసం పేరెంట్స్ని ఇబ్బంది పెడుతున్న గురుకుల విద్యాసంస్థలు

-గురుకులంలోనే విద్యార్థినుల యొక్క ఆధార్ కార్డు లో ఉన్నటువంటి కరెక్షను ఏర్పాటు చేయాలి
-రాష్ట్రంలో ఆగం అవుతున్న విద్యార్థిని విద్యార్థులు
-సేవాలాల్ సోషల్ సర్వీస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రవిలాల్ నాయక్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 20 :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల విద్యాలయ సంస్థలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు కోసం ప్రభుత్వము ఆపార్ ఐడెంటిఫికేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందులో ఆపార్ ఐడి కార్డు కోసం స్టడీ సర్టిఫికెట్ లో మరియు ఆధార్ కార్డులో పేరులో స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉన్నాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం వివిధ గురుకులాల్లో ఆధార్ వెరిఫికేషన్ కరెక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఆపార్ ఐడి కార్డులు ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. దీనివల్ల రాష్ట్రంలోని పేద విద్యార్థినిలు వాళ్ల యొక్క తల్లిదండ్రులు ఆధార్ సెంటర్ చుట్టూ పడిగాపులు కాస్తున్నారు. అయితే ఆధార్ సెంటర్లో రకరకాల సర్టిఫికెట్లు అడగడం ద్వారా వాళ్ళు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వమే ఆలోచించి ఒక్కొక్క గురుకులాల్లో ఒక్కోసారి ఆధార్ వెరిఫికేషన్ అండ్ కరెక్షన్ ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సేవాలాల్ సోషల్ సర్వీస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రవిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# అడ్డుకుంటే ఊరుకునేది లేదు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 20 :** తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి సోమవారం ఎల్ఎండి కాలనీలో విలేకరుల సమావేశంలో రసమయి బాలకిషన్‌పై తనదైన శైలిలో విమర్శల దాడి చేశారు.గ్రామసభలపై రసమయి కుట్రలు "రసమయి గారు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తామంటే మీకు జలదోష మొచ్చిందా? ఎవరైనా గ్రామసభల్లో అడ్డంకులు సృష్టించేందుకు వస్తే, కుక్కలు తరిమినట్టు తరిమి కొడతాం," అంటూ మోరపల్లి రమణారెడ్డి నిప్పులు చెరిగారు. గ్రామసభలు అంటే ప్రజల అభ్యున్నతికి ఒక వేదిక, కానీ రసమయి దాన్ని తన రాజకీయ పావుగా ఉపయోగించాలనుకుంటున్నారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "పథకాల అమలు మీకు ఇష్టం లేదా?"ప్రభుత్వం తొలిసారిగా నాలుగు ముఖ్యమైన పథకాల ద్వారా నిరుపేదల జీవితాలను మెరుగుపరచాలని చూస్తుంటే, రసమయి దాన్ని అడ్డుకోవడం ఏ అర్థం వస్తుందో ప్రజలు అడగాలి. రేషన్ కార్డులు, ఇళ్ల పథకాల ప్రక్రియ ప్రారంభమవుతుండగానే రసమయి గారు దాన్ని అడ్డుకోవడానికి పిలుపునివ్వడం దురుద్దేశపూరితంగా కనిపించదా? అంటూ రమణారెడ్డి ప్రశ్నించారు.కులాసా చేసిన రసమయి గతం"మొదటి సారి ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు రసమయి దగ్గర గుంట భూమి కూడా లేకుండా, తన భార్య పేరిట సిద్దిపేటలో ఒక్క ఇల్లు మాత్రమే ఉందని ప్రచారం చేసుకున్నారు. ఆ గోచి గొంగడితో పేదల మనసు దోచిన రసమయి, ఇప్పుడు కోట్ల విలువైన విల్లాలు ఎలా నిర్మించుకున్నారో మాకు చెబుతారా?" అంటూ రమణారెడ్డి చురకలంటించారు."ఆస్తులు లేవంటూరు, గడ్డికి వేలంటూరు" గుండారంలో ఇల్లు, కొంపెల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, బోయినపల్లిలో బంగ్లా ఇన్ని కట్టుకున్న రసమయి గారు, అసలు ఈ డబ్బు ఎక్కడ్నుంచి వచ్చింది? ఇది అవినీతి సొమ్ము కాదంటారా? అని రమణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. "రసమయి గారు, అవినీతి గురించి మాట్లాడే ముందు మీ ఇంటి అద్దాలు గట్టిపడాలనుకుంటే చాలు. మరి బహిరంగ విచారణకు సిద్ధమా?" అని ఆయన సవాలు విసిరారు.గ్రామసభలను అడ్డుకుంటే భరించమంటారా?రసమయి గారి కుట్రలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని, గ్రామసభలను విజయవంతంగా నిర్వహించేందుకు తమ మద్దతు ఉంటుందని రమణారెడ్డి స్పష్టం చేశారు. "ప్రజలు మీ మాటలను నమ్మి మోసపోయే రోజులు పోయాయి. మీరు చేసే రాజకీయ నాటకాలు ఇప్పుడు ఎవరికి పనికిరావు," అంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మద్దతుఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు "గ్రామసభలకు ఎవరైనా అడ్డుపడితే అది ప్రజల హక్కుల మీద దాడి చేసినట్టే. దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామసభలను విజయవంతం చేయడానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.గ్రామసభలను విజయవంతం చేసేందుకు ముందుండి పనిచేస్తామని తెలిపారు.ఉగాది పచ్చడి లాగా రసమయి వ్యాఖ్యలు"రసమయి గారి మాటల్లో పులుపు, తీపి, చేదు అన్నీ కలిసిన అనుభూతి ఉంటుంది. కానీ ప్రజలకు ఇప్పుడు ఆ రుచి పడటం లేదు," అంటూ రమణారెడ్డి చమత్కరించారు. "మీ ఆటలు ఇక సాగవు, మీ అవినీతి ప్రజల ముందుకొస్తుంది. అప్పుడే నిజం బయటపడుతుంది," అంటూ ఆయన ఘాటుగా ముగించారు.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బూదారపు శ్రీనివాస్, ఎండీ హసన్, మార్క నర్సయ్య, పోలు రమేశ్, గోదారి శెట్టిబాబు, తన గొట్టిముక్కుల సంపత్ రెడ్డి,ఆసిఫ్ పాషా, పెంట వినోద్, ఎండీ రజాక్, తాళ్లపల్లి శ్రీనివాస్, అలువాల కుమార్, దుర్గాప్రసాద్, మాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శత వసంతాల మహెూజ్వల చరిత్ర కలిగిన రాజకీయ పార్టీ సీపీఐ

**-సీపీఐ శ్రేణులకు జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు**




**చురకలు విలేఖరి చిగురుమామిడి జనవరి 20 :** భారతదేశ గడ్డపై వందేళ్ల మహెూజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అలాంటి పార్టీకి చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి మండలంలో ఎర్రజెండా ఎగురవేసేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో రెడ్ షర్ట్ వాలంటీర్లు 100 ఎర్ర జెండాలు చేతబూని సర్వాయి పాపన్న విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి అగ్రభాగాన చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామితో పాటు జిల్లా,మండల నాయకత్వం నిలిచారు.ర్యాలీ అనంతరం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ సిపిఐ మండల కార్యదర్శి నాగిని లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని పోరాటాలు జరుగుతున్న క్రమంలో 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని, దేశంలో దోపిడీ లేని,అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక,కర్షక,ప్రజా దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ నిరంతరం అన్ని రంగాల కార్మిక శ్రేయస్సు కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన పార్టీ సిపిఐ అని, వేలాదిమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేటికీ సిపిఐ మనుగడ కొనసాగుతుందని, దేశంలో 530కి పైగా ఉన్న సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయాలని పోరాటాలు నిర్వహించిన దని,వర్గ దోపిడీకి పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరిగెట్టించే పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణలు చట్టం లాంటి అనేక ప్రజలకు ఉపయోగపడే విధంగా సిపిఐ పోరాటాలు నిర్వహించి సాధించిన విజయాలుగా చెప్పవచ్చని, దేశంలో ఉన్న ప్రజానీకం స్వేచ్ఛగా తమ హక్కుల కోసం ప్రశ్నించే తత్వాన్ని కలిగించినది ఎర్రజెండా నేననిపార్టీ. దేశంలో 100 సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ సిపిఐ అని,1925లో ఆవిర్భవించిన సిపిఐ 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ నేపథ్యంలో సంవత్సరం పాటు ఉత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహించుకుంటామని, 100 సంవత్సరాల ఉద్యమాలను పోరాటాలను,విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళ్లాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.చిగురుమామిడి మండలంలో మండల ఆవిర్భావం నుండి కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్నదని, అలాంటి మండలంలో గతంలో మండల పరిషత్ అధ్యక్షులుగా జెడ్పిటిసిగా అత్యధిక సర్పంచులుగా ఈ మండలంలో అన్ని గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసింది.సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీపీఐ కి చిగురు మామిడి మండలం గుండెకాయ లాంటిదని అలాంటి మండలంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ మండలంలో అనేకమంది అమరవీరులు ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన చరిత్ర ఉందని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సిపిఐ ని అన్ని గ్రామాల్లో బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గత వైభవాన్ని తీసుకురావడం కోసం స్థానిక నాయకత్వం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా పార్టీ వైపు నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని వెంకటస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మీ, మండల కార్యదర్శి నాగెళ్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందుల రాజయ్య,బోయిని పటేల్, బూడిద సదాశివ,ఎనగందుల రాజయ్య,మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ ఆలేటి రాజిరెడ్డి,సీనియర్ నాయకులు గడ్డం రాంరెడ్డి,మాజీ సర్పంచ్ లు, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 20 :** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ ఈశ్వర హాస్పిటల్ - కరీంనగర్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిభిరం నిర్వహిచడం జరిగింది.గ్రామంలోని 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి , అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు నిర్వాహకులకు ఆసుపత్రికి సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ సంది సమ్మిరెడ్డి, గంధం బాలస్వామి, మణిదీప్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్సర్ కంపని పనులను త్వరగా ప్రారంభించాలి

**-ఏపీఏ జి.యం.కొప్పుల వెంకటేశ్వర్లు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 20 :** అడ్రియాల ప్రాజెక్ట్ గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు.సోమవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ లో గల జీఎం కార్యాలయం నందు వెన్సర్ కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గనిలోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం ఏప్రిల్ లోపు పనులను చేపట్టాలని, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో భాగంగా గ్రామ, వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి

**-హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 20 :** ఈనెల 21న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్దిదారులు సద్వినియోగపరుచుకోవాలని,ఆలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని,ప్రజా ప్రభుత్వంలో పథకాల అమలుపేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.కొన్నేలుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు, హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇదివరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి,వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు.నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయం చేయాలని కోరారు.

